### జనపథం - జనపదం

# పేను - పెసరచేను

- నిత్యానంద్.

చిన్నప్పుడు 'పేను - పెసరచేను' కథ మీరంతా వినే ఉంటారు. మా అమ్మమ్మగారు ఈ కథను అప్పుడప్పుడు చెబుతూ ఉండేవారు. విననివారి కోసం క్లుప్తంగా కథ ఇది. అనగా అనగా ఒక ఊరు. ఆ ఊరిలో ఒక పేను. "అదేమిటండీ? పేను తలలో కదా ఉండవలసినది!" అని ఆశ్చర్యపోకండి. పేను ఊరిలోనే ఉంది. అది పెసరచేను వేసింది. పంట ఏపుగా పెరిగింది. చూసేవారి దృష్టి అంతా ఆ పెసరచేను మీదే. "ఇది మరీ విడ్డూరంగా ఉంది" అనుకోకండి. కడకంటూ వినండి. ఆ తరువాత మీ సందేహము తీరిపోతుంది. ఒకసారి రాజుగారు ఆ దారిన పోతూ ఆ పెసరచేనును చూడడం తటస్థించింది. అంతే ఆయన కన్ను దానిపై పడింది. ఆ చేను ఎవరిదని ఆరాతీస్తే, పేనుదని సెలవిచ్చారు ఆ ఊరివాళ్ళు. పేను మననేం చేస్తుందిలే అని రాజుగారు ఆ పంటను కోసి, కోటకు తెమ్మని ఆజ్ఞ జారీ చేసారు. రాజుగారి ఆజ్ఞ అమలు పరచబడింది. మరుసటి రోజు పొలానికి వచ్చిన పేను తన పంట అంతా ఎవరో కోసుకుపోయారని తెలిసి చాలా బాధపడింది. ఆ పని చేయించినది రాజుగారే అని తెలిసి, రాజును ఎలాగైనా గెలిచి, తన పంటను వెనక్కి తెచ్చుకోవాలని ఆలోచించింది.

పొలంలో రాలిన పెసలను ఏరి కొన్ని పెసరట్లను చేసింది. సరే రాజుగారిమీదకు యుద్ధానికని బయలుదేరింది. రాజుతో యుద్ధానికి వెళ్ళాలంటే బలగంకావాలికదా! దానికి తోవలో వరుసగా తేలు, పాము, సింహము కనిపించాయి. పేను తన ఆలోచనను వివరించి, వాటి సహాయాన్ని అర్థించింది. బదులుగా పెసరట్టు ఇస్తానంది. అవి సరే అన్నాయి. కోటను చేరిన తరువాత పేను ఎవరి కర్తవ్యాన్ని వాటికి చెప్పి, తేలును గూటిలోను (పూర్వం రోజులలో దువ్వెన, బొట్టు, కాటుక, దబ్బనము వంటివి దాచుకోడానికి గోడకు చిన్న గూడు ఏర్పరచేవారు), పామును తలుపుకు-గోడకు మూలన, సింహాన్ని పెరటిలోను ఉంచి, తాను ఎంచక్కా రాజుగారి తలలోకి ప్రాకి - ఆయనకు తోచకుండా చేసింది. ఆదురదను భరించలేక రాజుగారు దువ్వెనకై గూట్లో చేయి పెట్టేసరికి, అదనుచూసి తేలు కుట్టింది. వెంటనే బాధతో కఱ్ఱను తెచ్చి దానిని చంపాలని వెళ్ళిన రాజుగారిని పాము కాటు వేసింది. ఆ బాధను తట్టుకోలేక పెరట్లోకి పరిగెట్టిన రాజుగారు సింహము బారిన పడి హతులవ్వడంతో పేను తన పంటను తిరిగి తన ఇంటికి తరలించుకు పోయిందని కథ.

పేనేమిటి? రాజుగారిని జయించడమేమిటని సందేహము జనించక మానదు. కాని దీని వెనుక ఎంతో విలువైన, జీవితములో ప్రతివారికి ఉపయోగపడే ముఖ్యమైన విషయముంది. దానిని గ్రహించగలిగితే ధన్యులమే కదా! మరి వినండి.

## విశ్లేషణ :

ఇక్కడ రాజుగారు అంటే మనమన్న మాట. మనము అంటే ఆత్మ. రాజుగారు (ఆత్మ) స్వయంగా సంపన్నులు. పేను మనస్సు. అది పండించే పంట మన ఆలోచనలు, కోరికలు మొదలైనవి. రాజుగారు ఆ పెసలు చూడడం వరకు పరవాలేదు. అలాగే మనమూ మన ఆలోచనలను గమనించడము వరకు పరవాలేదు. రాజుగారు ఆ పంట తనకు కావాలనుకోవడం తప్పు. మన మనస్సు కూడా ఆలోచనలను అంత ఏపుగానూ పండిస్తుంది. అయితే పేనుకు సహాయం చేసిన మిగతా తేలు, పాము, సింహాము మిగిలిన అంత:కరణములు (బుద్ధి, చిత్తము, అహంకారము). అంత:కరణములు చాలా శక్తివంతమైనవి. పేను తలలో ఉంటుంది. ఏమీ తోచనివ్వదు. మనస్సూ అంతే! బుర్ర తొలిచేస్తూ ఉంటుంది. కోరికలు, ఆలోచనలు జనిస్తూనే ఉంటాయి. కాన పేను (మనసు)ను తలకెక్కించుకోకూడదు. ఓ సాక్షిగా చేనును (ఆలోచనలను) వీక్షించడము పరవాలేదు. కాని వాటిని సొంతం చేసుకుందామంటే చిక్కే. అది ప్రాణాంతకము. ఇక్కడ పేను మిగిలిన అంత:కరణములను పోషించినట్లే - మనస్సు చిత్తము, బుద్ధి, అహంకారములను పోషిస్తూ ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త!

*** *** ***

**క్రింది మూడు ప్రశ్నలకి ఒకటే సమాధానం. ఏమిటది?**

1. ఇది ఒక అంటురోగం.
2. ఈ పంక్తిలో మీరు కూడా 'ఉన్నారా?' అడగడం మరో విధంగా.
3. ఇది ఎరుపు 'రంగా?' ఆంధ్రములో కాదండి, ఆంగ్లములో.

జవాబు : [illegible]

Life is a time-span between two terminals --- the start and the finish. An optimist looks at the former, and exults how far he has traversed from it. A pessimist on the other hand, looks at the other end, and laments how fast he is approaching it.

( A quotation from '**My Fri-Calls**' of **Krishna. M. Gutala**)

### Three Ring Circus!

First person : Do you know Married life is 'Three Ring Circus'?
Second person : How?
First person : Engagement Ring, Marriage Ring …. Suffe**ring**!
Second Person : ?!@#%